నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 16, ఏప్రిల్ 2024 | పేజీలు: 04

## ఫోకస్ న్యూస్ కథనానికి స్పందన

- అక్రమ మట్టి తరలింపుపై అధికారులకు ఫిర్యాదు

2



# నాది ఆంధ్రప్రదేశ్ కాదు.. పుట్టి పెరిగింది తెలంగాణలోనే..

## కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య..

### ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం



పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్)-ఏప్రిల్ 15:

**మండల కేంద్రంలోని** బృందావన్ గార్డెన్‌లో పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డి ఆద్వర్యంలో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య పాల్గొని మాట్లాడుతూ... బిఆర్ఎస్,బిజెపి రెండూ ఒకటేనని, బిఆర్ఎస్‌కు ఓటేస్తే బిజెపికి వేసినట్టేనని, నాది తెలంగాణ కాదు ఆంధ్రప్రదేశ్ అని ప్రతిపక్ష నాయకులు చెప్పుకుంటున్నారని, నేను తెలంగాణలో పుట్టి ఇక్కడే పెరిగానని, నేను రాజకీ యాలకు కొత్తనే కానీ డాక్టర్ గా కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవలు అందించానని, కడియం శ్రీహరి ఒక నిజాయితీ నాయకుడని, ఎక్కడా కూడా అవినీతికి పాటు పడలేదని, నేను ఆయన కూతురినని, రాజకీయ ఓనమాలు దిద్దిన మా తండ్రిగారి అడుగుబాటలో నడుచుకుంటానని, నన్ను భారీ మెజారిటీ తో గెలిపించి కేంద్రానికి పంపించాలని, కేంద్రంలో కోట్లాది మన మిగతా 2లో..

# గ్రూప్-1 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

- అధికారులకు కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశం

మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్15:

టిఎస్‌పిఎస్‌సి ద్వారా జూన్‌లో నిర్వహించే గ్రూప్-1 పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యు) ఎం.డేవిడ్, సంబంధిత మిగతా 2లో..



# ఏసీబీ వలలో డ్రగ్ ఇన్స్‌పెక్టర్



2లో..


ఫోకస్ న్యూస్

అనుమతుల్లేకుండా యథేచ్ఛగా
నల్లమట్టి తరలింపు

• ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి..
• పట్టించుకోని అధికారులు..

## ఫోకస్ న్యూస్ కథనానికి స్పందన

**మాడుగులపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 15:** ఆదివారం రోజు మండలంలోని చెరువుపల్లిలో చెరువులో అక్రమంగా నల్లమట్టి తరలిస్తున్న కథనానికి సంబంధిత అధికారి స్పందించి అక్రమంగా తరలించిన వారిపై ఫిర్యాదు చేయడం జరిగింది. స్థానిక రైతులు నేటి ఫోకస్ న్యూస్ దినపత్రికకు యజమాన్యానికి ధన్యవాదములు తెలియజేశారు.

## ఏసీబీ వలలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్

**నల్గొండ, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 15:** రూ. 18వేలు లంచం తీసుకుంటూ ఏపీబీకి చిక్కిన నల్గొండ డ్రగ్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్, ఆసుపత్రిలో ఫార్మసీకి అనుమతి ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేస్తూ వ్యక్తి నుంచి తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు.



## కంటోన్మెంట్ ప్రజలంతా బీఆర్ఎస్ వైపే:నివేదిత

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని సంక్షేమ పథకాలను పెట్టిందని, ప్రజలందరూ టిఆర్ఎస్ వైపే ఉన్నారని, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బోయిన్పల్లిలోని మర్రి రాజశేఖర్ రెడ్డి పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి రావుల శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... 30 ఏళ్ళ ప్రజాజీవితంలో ఉండడానికి సొంత ఇల్లు కూడా సాయన్న కుటుంబానికి లేదని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గుర్తుచేశారు. ప్రజలతో మంచి అనుబంధం ఉన్న సాయన్న కుమార్తె నివేదితను అందరూ ఆశీర్వదించాలని కోరారు. ఇతర పార్టీలు కూడా నివేదితకు మద్దతివ్వాలని కోరారు. సాయన్న చేసిన సేవలకు గుర్తుగా ఆయన కుమార్తె నివేదితను భారీ మెజార్టీతో గెలిపించాలని మర్రి రాజశేఖర్ రెడ్డి అందరికీ విజ్ఞప్తి చేశారు. కంటోన్మెంట్ లో బీఆర్ఎస్ ముందంజలో ఉందని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని ఏమాత్రం పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లడిగే హక్కు లేదని తేల్చిచెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో కేసీఆర్ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వెల్లడించారు. దివంగత ఎమ్మెల్యే సాయన్నకు ప్రజలతో మంచి అనుబంధం ఉందని గుర్తుచేశారు. ప్రజలందరి ఆశీర్వాదంతో కంటోన్మెంట్‌లో మరోసారి గులాబీజెండా రెపరెపలాడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సాయన్న కుటుంబంపై నమ్మకంతో తనను అభ్యర్థిగా ప్రకటించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, పాండు యాదవ్, లోకనాథ్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.





# నాది ఆంధ్రప్రదేశ్ కాదు.. నేను పుట్టి పెరిగింది తెలంగాణలోనే..

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రానికి, మన వరంగల్ ఉమ్మడి జిల్లాకు నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని, రాహుల్ గాంధీ న్యాయ్ యాత్రతో ఐదు గ్యారంటీలను అమలుచేశారని, సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఐదు గ్యారేంటీలను మనందరం ప్రజల్లోకి తీసుకెళ్ళాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రేవూరి ప్రకాష్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు



కడియం శ్రీహరి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ స్వర్ణ ఏబిసీసీ సెల్ అధ్యక్షుడు కత్తి వెంకటస్వామి నియోజకవర్గ ఇంచా%శీ%ర్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ముఖ్య నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు..

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులతో కలిసి టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-1 పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా గ్రూప్.1 పరీక్షలకు ఏర్పాట్లను చేపట్టాలని అన్ని మౌలిక సదుపాయాలను కలిగి ఉన్న ప్రామాణిక పరీక్షా కేంద్రాలను గుర్తించాలని, అధికారులు ప్రతీ సెంటర్ ను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు ఫ్లయింగ్ స్క్వాడ్ తహశీల్దార్ లేదా సమాన క్యాడర్ గా సీనియర్ జిల్లా అధికారులను డిపార్ట్‌మెంటల్ అధికారులుగా నియమించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రతి ప్రాంతీయ కేంద్రానికి స్ట్రాంగ్ రూమ్‌ల నిర్వహణ, పరీక్షా మెటీరియల్ యొక్క రవాణా/పంపిణీ లో పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ ఉత్తర్వుల జారీ , పరీక్ష రోజున 3 కి.మీ.ల రేడియస్ లో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్‌లను మూసివేసేందుకు చర్యలు, పరీక్షలకు హాజరు అయ్యే అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరుతో పరీక్షా హాలులోకి అనుమతించేందుకు హాల్‌లోకి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను తీసుకెళ్లకుండా నిరోధించడానికి పోలీసు శాఖ వారు పటిష్ట బందోబస్తు, భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ శాఖ వారు పరీక్షా సెంటర్లకు పరీక్షల రోజున తగిన రవాణా ఏర్పాట్లను చేయాలని, ట్రాన్స్ కో అధికారులు పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని, వైద్యాధికారులు అవసరమైన అత్యవసర వైద్య అవసరాలను అందించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఒ లు అలివేలు, నరసింహారావు, సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, ఇంటర్మీడియేట్ అధికారి సత్యనారాయణ, ఆర్టీసి డిపో మేనేజర్ శివప్రసాద్, డి.ఈ.ఓ రామారావు, డి.ఎం.హెచ్.ఓ కళావతి బాయి, మహబూబాబాద్, తొర్రూరు ఎం.ఆర్.ఓలు, పోస్టల్ అధికారులు, ఎలక్ట్రిసిటీ అధికారులు,పరీక్షల విభాగం సూపరింటెండెంట్ భద్రకాళీ, అనురాధ, భరత్ పాల్గొన్నారు.

## మాదిగ ద్రోహి రేవంత్‌కి బుద్ధి చెప్తాం

- 4 ఎస్సి రిజర్వుడు స్థానాలలో ఒక్కటి కూడా ఇవ్వని వైనం
- మాదిగలను చైతన్యం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడిస్తాం
- వివక్ష గురించి సీఎం మాట్లాడడం సిగ్గుచేటు: మందకృష్ణ మాదిగ

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** మాదిగల ద్రోహి కాంగ్రెస్ పార్టీ అని, మే 13న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ది చెప్తామని, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కాంగ్రెస్ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశా రు. కంటోన్మెంట్ నియోజక వర్గం లోని రాయల్ లీ ప్యాలెస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మందకృష్ణ మాది గ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వు డు మూడు పార్లమెంటు స్థానా లు, కంటోన్మెంట్ నియోజక వర్గం అసెంబ్లీ మొత్తం నాలుగు ఎస్సి రిజర్వుడు స్థానాలు అయితే ఒక్క స్థానం కూడా మాదిగల కేటాయించకుండా, మాలల పక్షపాతిగా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్తామని అన్నారు. బిజెపి పార్టీ మాదిగలకు 2 పార్లమెంటు టికెట్లు ఇచ్చిందని, కంటోన్మెంటు అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మాదిగలకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అజిత్ కళ్యాణ్, ఇటుక శ్రీ కిషన్ మాదిగ, రొట్టెల సునీల్ మాదిగ, కొంపెల్లి శ్రీకాంత్ మాదిగ, మధుకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## బిఎస్పీ గూటికి మాజీ ఎంపీ!

**నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ (నేటి ఫోకస్ ఏప్రిల్ 15):** రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునిబిబహుజన సమాజ్ పార్టీలో సీనియర్ పార్లమెంటేరియన్, 4సార్లు ఎంపీగా గెలిచిన నాయకులు, తెలంగాణ ఉద్యమ నాయకుడు, పేద ప్రజల గొంతుక ఐనా మంద జగన్నాథం బిఎస్పీ పార్టీలో చేరడం ఇకా లాంఛనమే అనీ బిఎస్పీ పార్టీ నాయకులు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఉన్నప్పటికీ, ప్రజల నాయకుడు ఐనా మంద జగన్నాథంకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు తీరని ద్రోహం చేశాయనే ఆలోచనలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రజలు ఉన్నట్టు అనిపిస్తున్నది. అందుకే బహుజన ఉద్యమానికి నాయకత్వం వహించి, బడుగు బలహీన వర్గాలకు దిక్సూచి నిలవాలని జగన్నాథం ఉన్నట్లు తెలుస్తుంది. నాగర్ కర్నూల్ పార్లమెంట్‌లో తన పోటీపై స్పష్టత విడితే అన్ని పార్టీల్లో ఉన్న తన అనుచరులు, తిరిగి మంద జగన్నాథం వైపు రావొచ్చని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. అప్పుడు బలమైన మాదిగ సామాజిక వర్గం నాయకుడిగా మంద జగన్నాథం ఉంటాడు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని అనుకోవొచ్చు.

### నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్ అభిప్రాయం..

మంద జగన్నాథం లాంటి సీనియర్ పొలిటీషన్ బిఎస్పీ పార్టీలో చేరడం బహుజన వర్గాలకు భరోసాగా నిలుస్తుందని హర్షం వ్యక్తం చేశారు. మంద జగన్నాథంని, మనస్ఫూర్తిగా బిఎస్పీ పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు.

# రోడ్ల విస్తరణ, అభివృద్ధిపై దృష్టి సారించండి

## అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తిలో నిలిచిపోయిన రోడ్ల విస్తరణ, అభివృద్ధిపై ఎమ్మెల్యే మెగా రెడ్డి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లు దృష్టి పెట్టాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం ఐక్యవేదిక ఆధ్వర్యంలో చల్మారెడ్డి ఆసుపత్రి నుంచి పాత యూకో బ్యాంక్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రజలతో కలిసి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రోడ్ల విస్తరణ నిలిచిపోయి ఎనిమిది నెలలు కావస్తోందని అలాగే ఎలాంటి అభివృద్ధికి వనపర్తి నోచుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేసి ఆ తర్వాత అందరి సమన్వయంతో అభివృద్ధిని ముందుకు తీసుకుపోవాలని హితవు పలికారు. వారం రోజుల్లో రోడ్ల విస్తరణ పనులు చేపట్టకుంటే స్థానికులతో కలిసి అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. రోడ్ల విస్తరణ



పనులు చేపట్టేందుకు ఎన్నికల కోడ్ కూడా ఏమీ అడ్డు రాదని అలాంటి తరుణంలో పనులు చేపట్టకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. వెంటనే పనులు చేపట్టకుంటే సంబంధిత ఉన్నతాధికారులకు కాదు చేయడంతో పాటు ముఖ్యమంత్రికి ప్రభుత్వ కార్యదర్శికి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ బాషా దళిత రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు గంధం సుమన్ మాదిగ కౌన్సిలర్ బండారు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమందడి వైస్ ఎంపీపీగా పాత్లావత్ భారతి ఏకగ్రీవం



**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:** పెద్దమందడి వైస్ ఎంపీపీ గా పాత్లావత్ భారతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఉపాధ్యక్ష పదవికి పెద్దమందడి 2 ఎంపీటీసీని సహచర ఎంపీటీసీలు ఆర్ డి ఓ పద్మావతి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గతంలో ప్రస్తుత ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎంపీపీగా ఉంటూ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆయన స్థానంలో వైస్ ఎంపీపీ రఘు ప్రసాద్ ను ఎంపీపీగా ఎన్నుకున్నారు. అలాగే ఆయన స్థానంలో ఖాళీగా ఉన్న వైస్ ఎంపీపీ పదవికి భారతిని ఎన్నుకోవడంతో ఎంపీపీ, వైస్ ఎంపీపీ పదవులు పదవులు భర్తీ చేసినట్లు అయింది. ఈ మేరకు వైస్ ఎంపీపీ భారతితో ఆర్డీవో పద్మావతి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు ఎంపీ ఓ శ్రీరాంరెడ్డి ఎంపీటీసీలు రఘు ప్రసాద్ దామోదర్ సాయి భార్గవి ఇందిరమ్మ గిరమ్మ అంజమ్మ చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జలాశయాల్లో తాగునీటికి పుష్కలంగా తాగునీరు ఉంది

## ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లోని జలాశయాల్లో తాగునీటికి పుష్కలంగా సరిపడా నీరు ఉందని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డిలతో కలిసి రిజర్వాయర్లను పరిశీలించారు. వనపర్తి జిల్లాలోని రామన్ పాడు, గోపల్ దిన్నె రిజర్వాయర్లలో ఇన్ టెక్ వెల్ లను పరిశీలించి ఎన్ని రోజులకు సరిపడా నీటి నిలువలు ఉన్నాయో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని ఇందులో భాగంగా అన్ని జిల్లాల కలెక్టర్లు తాగునీటిపై క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అత్యవసరం అయితే ప్రత్యామ్నాయ మార్గాలు, బోరు మోటార్ల ద్వారా తాగునీరు సరఫరా చేయించే విధంగా ఇప్పటికే అన్ని





ముందస్తు చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. జూలై, ఆగస్టు వరకు సరిపడా తాగునీరు ఉందని నీటిని అధికంగా వృధా చేయకుండా క్రమం తప్పకుండా పంపింగ్ చేసి ప్రజలకు అవసరమైన తాగునీటిని సరఫరా చేయడంపై దృష్టి సారించాలని ఆదేశించారు. వనపర్తి జిల్లాలో 392 హ్యాబిటేషన్లు ఐదు మునిసిపాలిటీలకు నీటి సరఫరా అందించాలని సూచించారు. తాగునీటి సరఫరాలో ఏ ఒక్క హ్యాబిటేషన్ లో ఎల్లో, ఆరెంజ్, రెడ్ కేటగిరి లో ఉండడానికి వీలులేదని అన్ని హ్యాబిటేషన్లు గ్రీన్ కేటగిరిలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఈ చెన్నారెడ్డి, మిషన్ భగీరథ ఎస్ ఈ జగన్ మోహన్, ఈఈ మెగా రెడ్డి, జడ్పీ సీఈవో యాదయ్య ఇన్చార్జ్ డిఆర్డిఓ నాగేంద్ర మిషన్ భగీరథ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లు రవిని గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇద్దాం

## ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపించుకుని సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇద్దామని ఎమ్మెల్యే మేఘారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పెద్దమందడి, ఖిల్లా గణపురం మండలాల కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని తన స్వగ్రామమైన మంగంపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసిందని 10 లక్షల ఆరోగ్య భీమా మహిళలకు ఉచిత బస్సు ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంటు 500 కే గ్యాస్ సిలిండర్ ఇందిరమ్మ లాంటి పథకాలు అమలు చేశామని తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని అధిక మెజారిటీతో గెలిపించేందుకు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు ఒకటేనని వారిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. అనంతరం నూతన వైస్ ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన పాత్లావత్ భారతిని ఘనంగా సన్మానించి అభినందించారు.




# బహుజన్ సమాజ్ పార్టీలో చేరిన పంజాకల్పన

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 15:** పట్టణ కేంద్రానికి చెందిన పంజ కల్పన సోమవారం తన అనుచర గణంతో హైదరాబాద్ లోని స్థానిక రాష్ట్ర బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరడం జరిగింది. బహుజన్ సమాజ్ పార్టీ సెంట్రల్ కోఆర్డినేటర్ బాలయ్య మరియు రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్లు కల్పనకు పార్టీలోకి మర్యాదపూర్వకంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పి సభ్యత్వం అందించి పార్టీలో స్వాగతిస్తూ ఆమెతోపాటు వారి అనుచర గణాన్ని కూడా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా పార్టీ సెంట్రల్ కోఆర్డినేటర్ బాలయ్య మరియు రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ల్లు సంయుక్తంగా మాట్లాడుతూ బహుజన్ సమాజ పార్టీ సబ్బండ కులాల సంక్షేమం కొరకు ఉద్యమిస్తూ ప్రజా సంక్షేమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలుపుతూ సమా సమాజ స్థాపన కేవలం బహుజన్ సమాజ్ పార్టీ వల్లనే జరుగుతుందని పేర్కొంటూ బహుజన్ సమాజ పార్టీ ప్రజాహితం కోసం చేపట్టే ప్రజా కార్యక్రమాలను చూసి పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారికి భవిష్యత్తులో మంచి పదవులు లభిస్తాయన్నారు. అదేవిధంగా నూతనంగా పార్టీలో చేరిన పంజా కల్పన





మాట్లాడుతూ పార్టీ చేపట్టే ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితురాలై పార్టీలో చేరడం జరిగిందని తెలుపుతూ వరంగల్ జిల్లాలో మరియు చుట్టుపక్కల మండలాల్లో పార్టీ బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. నన్ను ఆదరించి పార్టీలోకి స్వాగతించిన సెంట్రల్ కోఆర్డినేటర్ బాలయ్యకి రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ కి మహబూబాద్ జిల్లా అధ్యక్షుడుసింగారపు రాజుకి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి దార్ల శివరాజ్ లకు బహుజన సమాజ్ పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. బహుజన సమాజ్ పార్టీలో చేరినవారు మంద పూర్ణ,మహమ్మద్ అష్రఫ్, జవ్వాజీ యాకయ్య,పంజా సమ్మయ్య,వంగపల్లి గౌరీ శంకర్,వంగపల్లి దీపక్, పానుగంటి రాధిక,బందెల కవిత,బందెల మహేష్, అబ్బోజు వంశీ,గుండు స్టీఫెన్, వందేపురి లక్ష్మణ్ పెండ్లి రాజు తదితరులు చేరారు.

# కంటోన్మెంట్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ భారీ మెజార్టీ గెలిపించాలి: మైనంపల్లి





**శ్రీ గణేష్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేపట్టిన మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధు ముదిరాజ్**

**7వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం**

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** కంటోన్మెంటు నియోజకవర్గంతో పాటు, మల్కాజ్ గిరి పార్లమెంటు రెండు స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం ఎన్నికల నేపథ్యంలో, 7వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ లతో కలిసి మైనంపల్లి నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ... ప్రజా నాయకుడుగా ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్న శ్రీ గణేష్ ను భారీ మెజార్టీ గెలిపించాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కారాగార విస్తరణ గురించి జిల్లాస్థాయి కమిటీ సమావేశం





**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 15:** సోమవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ అధ్యక్షతన, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్, అడిషనల్ సూపరింటెండెంట్ ఆప్ పోలీస్ చెన్నయ్య, సురేశ్ సెక్రటరీ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కన్వీనర్గా సీనియర్ మహిళా న్యాయమూర్తి, జైల్ సూపరింటెండెంట్, మహిళా జైల్ సూపరింటెండెంట్ మొదలైనవారు సభ్యులుగా ఉన్న జిల్లా స్థాయి కమిటీ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న కారాగార విస్తరణ గురించి, రాబోయే 50 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జైలు విస్తరణ గురించి కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ గౌరవ సుప్రీంకోర్టు వారి ఆదేశానుసారం ఆర్డర్ తేదీ 30-01-2024, పిటిషన్ సివిల్ నెంబర్ 406/2013 మరియు జైలు మాన్యువల్ ప్రకారం రాబోయే 50 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత మహబూబాబాద్ జైలును విస్తరించడం, కొత్తవాటిని ఏర్పాటు చేయడం, అవసరమైన స్థల సేకరణ మరియు ఇతర వనరుల సేకరణ గురించి తెలుసుకొనుటకు ఇప్పటికే స్థాపించబడిన ఇతర జిల్లా జైళ్లను పరిశీలించి తదుపరి సమావేశం ఏర్పాటు చేసే లోగా నివేదికను అందజేయ వలసిందిగా మహబూబాబాద్ సబ్-జైల్ సూపరింటెండెంట్ మల్లెల శ్రీనివాస్ సూచించారు.

# మల్కాజ్ గిరిలో ఈటెల గెలుపు ఖాయం





**మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని అవుతారు**

**నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం చేపట్టిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చంద్రశేఖర్**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** ప్రతి ఒక్కరూ మోడీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యారని, తెలంగాణ రాష్ట్ర బిజెపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ చంద్రశేఖర్ అన్నారు. బొల్లారం జన ప్రియ బంగ్లోస్ లో సోమవారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా మోడీ దేశంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామక్రిష్ణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆరేపల్లి పరశురామ్ లాతో కలిసి కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో జే.వి నర్సింగ్ రావు, ధనంజయ చారి, 8వ వార్డు బిజెపి అధ్యక్షుడు కిరణ్ కుమార్ ముదిరాజ్, జైన పల్లి శ్రీకాంత్, దుర్గా ప్రసాద్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటు వేయడం పై స్వీప్ అవగాహన కార్యక్రమాలు..

**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 15:**







సోమవారం జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గారి ఆదేశాల ప్రకారం మహబూబాబాద్ పట్టణంలో పలు ప్రాంతాలలో ఓటర్ అవగాహన కార్యక్రమాలను, స్వీప్ నోడల్ అధికారి జినుగు. మరియన్న ఆధ్వర్యం లో... మున్సిపాలిటీ కార్యాలయం నందు ఓటు నమోదు, ఓటు హక్కు ప్రాధాన్యత, ఎలాంటి ప్రలోభాలు లొంగకుండా ఓటు వేయడం, ప్రజాహిత ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటును వేయడం. అలాగే నూటికి నూరు శాతం అనగా శత శాతం ఓటింగ్ జరుగుట, ఎన్నికల ప్రక్రియలో భాగస్వామైనా ప్రతి అంశాన్ని ఓటరు కు అవగాహన చేస్తూ ఓటు హక్కుని సద్వినియోగం చేసే దిశగా ప్రజలకు అవగాహన చేయడంలో భాగంగానే మార్కెట్, రైల్వే స్టేషన్ ,బస్ స్టేషన్ తదితర ప్రాంతాల్లో సమాచార పౌర సంబంధాల శాఖ వారి సాంస్కృతిక కళా బృందాలతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ యాదవ్, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, స్వీప్ నోడల్ అధికారి జినుగు మరియన్న, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం రవీందర్ గౌడ్, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు..



